# సిగరెట్ స్టబ్

శ్రీ కె. లింగరాజు

దూరంగా గోదావరిమీదనుంచివచ్చే ఓరుగాలి కిటికీపూవల్ని కౌగలించుకొని లోనున్న టేబిల్ లైటును కిలకిల్లాడిస్తూ ముద్దెట్టుకొంటోంది. గోడమీదనున్న కేలండర్ ఇంక నాలుగునెల్లె వుంటా నన్నట్టుగా రెపరెపలాడుకొంటూ ఖంగారు పడుతోంది...గోడమీద గడి యారం తప్ప నిశ్శబ్దం పెళ్ళిచేసుకొని తాళి కట్టునట్టుగా అగదిలో కూర్చుంది.

ఆ దీపపు వెలుగుల్లో సిగరెట్టుపొగ గబగబా, ఖంగారుగా, తెలిదియా స్ఫాగ్రాకులా మార్చుకొంటోంది తన రూపును...పొగ గొట్టంలోని కళ్ళకు ఆనందం, ఆలోచనకూరుస్తూ...నాలిక తిప్పితిప్పి అఖరికి చక్రంలా, ఉంగ రంలా చుట్టుకోకల్గింది ఇంత సేపటికి...

నవ్వుకొన్నాడు డాక్టరు మోహన్....అందులో ఆనందం లేదు అనిచెప్ప డానికి గది ప్రదక్షిణగా ప్రతిధ్వనించింది...మళ్ళీ నిరుత్సాహంగా చచ్చి పోయింది...

చటుక్కున శ్రీపాదవారి ఆవిడ జ్ఞాపకంవచ్చింది...ఆవిడా తన చేతుల్లోనే చచ్చిపోయింది. చచ్చిపోయే ముందర ఆవిడా నవ్వింది...ఒక్కసారిగా ఒళ్ళంతా పాములూ జెర్రెలు పాకినట్టయ్యింది...తనకి తెలుసు తను ఎబ్ డామినల్ ఆపరేషన్ చెయ్యలేనని....తనికి తెలియదనికూడా...పోనీ తన జీవితంలో చేసేనా అఖరికిచూసేనా అదికూడా ఎఱుకే...కాని...తన్ని దూరంగా చాలాకాలం ఉంచేని ఎర్రటియాగాణీ లేకుండాచేసేసింది...తనకి దొరక్కుండా కాళ్ళు చేతులు కట్టి పడేసి యాడవమంది....తనావిరం?... ఎన్నాళ్ళో...యుగాల్లా కన్పించేయి...గడిపేదు—మరి ఇప్పుడో కొనసీమ వంతా దోచేసుకొని....తన మామగారంత ధనికుడై పోదామనుకొన్నాడు... అంత డబ్బుకి పీల్చిపిండించి సంపాదిద్దామనుకొన్నాడు....వచ్చే నూటయాభై రూపాయిల్లోను డెభైయైదే ముట్టేయి...తక్కినది ఇవ్వకుండా ఆవిడ మర్నాడే ఎందుకు చచ్చిపోవాలి?....ఇంకో రెండు మూడు రోజులు బ్రత క్కూడదూ? బ్రతికితే...

అపొగ చక్రంలో ఆవిడే కన్పించినట్టయ్యింది....అందులో ఆవిడ తన్ను వెక్కిరించినట్టుగా అయ్యింది....డెబ్బెది అయిదు ఇవ్వకుండా... ఒక్కసారిగా తల్చుకోలేకపోయేడు మోహన్

రామారావుకి అంత ప్రాక్టీస్ ఎందుకుండాలి? ఆయనికి నెలకి మూడు నాలుగువందలు ఫరానాగావస్తాయే!....మరి తనకో అనుపత్రిలో తనకిచ్చే నూట ఎనభైయ్యే....ఆయన్ను అంత ఎక్కువగా ఎందుకు గౌరవిస్తారు? ఎందుకు అంత ఎక్కువగా పిలుస్తారు?

తాను ఖద్దరు బట్టలు కడుతాడు....ఇంట్లో అన్నీ ఖద్దరు నేవాడుతాడు.. తాను పూళ్ళోవున్న నాయకులు, నారాయణరావు; సూర్యారావు. నారాయణ మూర్తి. వెంకట్రావు మొదలైనవాళ్ళతో బహాటోస్తీగా తిరుగుతాడే! వాళ్ళతో ఎంతో స్నేహంగా ప్రవర్తిస్తాడే...తన్నెందు పూళ్ళోవాళ్ళు పిలవకూడదు? తనచే ఎందుకు ట్రీట్ చేయించుకో కూడదు?

అఖరుకి తన ముఖ్యస్నేహితుడు...ఒక్క డబ్బు విషయాల్లో కబుర్లు నడపడానికే ప్లీడరునాయుడు కూడా...రామారావునే ఎందుకు గౌర వించాలి? ఆయన ఖద్దరైనా వాడదే...వెంకటాచలం ఆతన్ని...

సిగరెట్టు Ash దులుపుతున్నాడు Ash tray లో...చురు క్కుమని చెయ్యికాలింది...

వెంకటాచలం...తనవైపు ఎందుకు తిరక్కూడదూ? తన కెందుకు డబ్బువచ్చేటట్లు చెయ్యకూడదూ?...ఆతను నన్ను మేకవన్నె పులి అని అనుకొంటున్నాడా?...నన్ను అసహ్యించు కొంటున్నాడా?

ఎర్రం చేతిలో సిగరెట్టు...పొగ ఉక్కిరి బిక్కిరిచేసేసింది...దగ్గేడు ...ఆ దగ్గులో కఫం గొంతుకులో గురగురలాడింది...టేబిల్ మీద లైటు చిట్లించుకొంది....డాక్టరు ఎర్రంకు ఎల్లాగో అనిపించింది...

రేపు ఆతను...వెంకటాచలం వస్తాడు....కడలిపాలెం కేసు ముద్దాయి ఆతని స్నేహితుడుకాదూ?...ఆతని రైతుకొడుకు కాదూ?...ప్లీడరు నాయుడు చెప్పేడే? మరి తనేంచెయ్యాలి....అపొగ గొట్టంలో ఏమీ పాలు పోలేదు?...

పట్టిగా....అఖరుసారిగా పీల్చేడు...

Ash-Tray అహ్వానిస్తే దాన్ని అందులో పడేసేడు....ఆ సిగ రెట్ స్టబ్ కూడా ఆరిపోకుండా మరంతగా పదిలింది...దూరంగా కిటికీ మూసుకుంది...

* * *

అనుపత్రిలో మర్నాడు వుండగా వెంకటాచలం వచ్చేడూ!...ఇంకె క్షణం క్రింద పదిరూపాయిలు ఇచ్చేడా?...ఆతనికోర్కె మీద మేజిస్ట్రేట్ కుర్రాని అనుపత్రిలో జేర్పించేనని తెలియదూ?...తను ఎంతోశ్రమపడ్డానని తెలిసుకో లేదూ?...ఆ పదిరూపాయిల్లో తనకి ఏమీ మిగులదని తెలియదూ? Bayer కంపెనీ మూసేసేరని ఆతనికితెలియదూ?....ఓ యాభై రూపాయిలు ఇప్పించ కూడదూ? తన్ను ఎందుకు అల్లా గౌరవించకూడదూ?...తను తిరిగి నోరు విప్పి అడుగాలా? వార్డరు వెంకన్న పళ్లు అవీ కొనడానికి ఏమైనాయిచ్చి వెళ్ళ మని?...ఆ యివ్వడమైనా నాలుగైదు ఇవ్వకూడదూ?...లెక్కపెట్టే యిచ్చి నట్టుగా రెండంటే రెండురూపాయిలు ఇవ్వాలా?...అందులో తనకేమి మిగు ల్చుకో గల్గుతాడు? తను వెంకన్నకు ఏమి కమీషన్ యివ్వగలడూ!

ఇల్లాతనకి అన్నిద్వారాలు మిగులుగా బిగువుచేస్తే తనకి నష్టమం కదూ? తనకి కోపంరాదూ?...ఇంత వెట్టి చాకిరీ చెయించుకొని కాని డబ్బైనా మిగలకుండా కొసరి కొసరి చేతిలోపెడుతుంటే కోపంరాదూ?...రామారావు కైతే ఎంత అడిగితే అంతా ఇస్తారే!...ఆ కోపలం తను వెంకటచలం అడిగిన ప్రశ్నకు రోగినిగురించి నాకంత బాధ్యతలేదని అంటే అతను ఉడు క్కుని, పిడికిళ్లు బిగబట్టి, దీర్ఘంగా నావైపుచూచి వెళ్ళాలా?...అతన్ని ఎవర్ని పర్మిషన్ మీద ఆసుపత్రివార్డులో రోగిని అడుగుతున్నావని, నిలబెడితే, ప్లీడరు నాయుడి దగ్గర నాల్గా ఆ కోపంలో నన్ను దులిపాలి?....అతనికి నా కడుపు ఎల్లా మండిపోతోంది కష్టంలేదూ?

తను అల్లా అడిగితే, నిక్కచ్చిగా నిలువతీస్తే అతనికి కోపం వచ్చింది' తను చేసిందాల్లో ఏం తప్పుంది? ...రామారావు వూరకనేచేస్తాడా? ...రోగికి గాడిద చాకిరిచేసి, నన్ను మంచివాడని పిలుస్తే చాలని ఊరకుని డబ్బు అడక్కుండా వుంటాడా? అతను మాత్రం డబ్బు అడగడూ? అడిగింది పేంవేసి పుచ్చుకోడూ?....ఏం? తను అడక్కూడదూ? తను ఇంత అవు తుంది ఫీజు అని బిల్లు చెయ్యకూడదూ?...తను ఆసుపత్రి జీతంమీద బ్రత కాలా? అకాసిన డబ్బుల్లోనూ సరిపడని మెతుకుల్తో శరీరాన్ని శ్రమపెట్టుకో వాలా?...తను డబ్బు అడిగితే లంచం, దోపిడీ—పిండారీ, అయిపోతుందా?

ఇదంతా వెంకటచలంకు అర్థం అవదూ?

*   *   *

వరండామీద కుర్చీలోగుడ్డ గాలికి అల్లాడుతునేవుంది. గోడమీద బల్లి పురుగుల్ని పట్టుకొంటోంది....దీపవు వెల్తురుకి గొల్లభామలు టపటప మంటూ వళ్ళు కాల్చుకుంటూనే వున్నాయి...

డాక్టరు యర్రంచేతిలో సిగరెట్టు ఆలోచన్తో చిన్నదైపోతోంది... ఆవేళ్ళల్లో నలిగిపోతోంది...

'యాభైరూపాయిలి స్తే...జడ్జిగ్రాసిన బెయిల్కు అర్హతవ్రాస్తానని తాను ప్లీడరునాయుడుతో కబురంపితే...కోర్టులో వెంకటేశ్వర్లు' మాక్లఖుంటు డాక్టరుగారికి అందుబాటులో లేడన్నాడా?....వెంకటచలం మాట్లుఫిని చప్ప రించేదు?'

'తను వ్యతిరేకంగా వ్రాసినా జడ్జీ 'బెయిల్' ఇచ్చేడా?....మరి తన మాట.' ఆరెండువ్రేళ్ల మధ్య ఘట్టిగా నొక్కుకుపోయింది శిగరెట్టు....క్రింద నోటి పెదిమల ఎంగిలికి తడిసి లోనున్న పొగాకు కొద్దిగా రాలిపోయింది.... ఆ కాలడంలో వచ్చేపొగ ప్రశ్నగుర్తులు వేసుకొంటున్నట్లయ్యింది.

డాక్టరుమోహన్ ఆఖరిసారిగా పీల్చి పొగవదిలేడు....కత్తెరమార్కా వగంపైగా కాలిపోయింది....అతని దృష్టిలో ఆపొగ జీమూతాల్లా, కారు మేఖాల్లా, నల్లమబ్బుల్లా, అనువప చీకటిల్లో కన్పడింది ...

తన నోట్లో వచ్చేపొగ ఓ జీమూతపు మానుచెట్టులా అవపడింది.

'రామారావు, జాచోల్లో చెట్టులా వేళ్ళు పారించుకొని ప్రాక్టీసువల్ల పేరును అల్లేసుకొన్నాడా?....రామారావు....అతని దగ్గర మందివ్విద్దామనే కాదూ వెంకటచలం ప్రయత్నిస్తుంట....తన నోటిదగ్గర అన్నాన్ని రామా రావు వడకోడుతాడే!'

ఆతను నవ్వేడు....ఆ నవ్వులో పొగకూడ దూరిపోయింది. గుప్పు మని ఊదినట్టుగాదీపి అదిరి గంతేసింది....గోడమీద బల్లి వాలిన పురుగు రెక్కనే పట్టుకోగ్గినట్లుగా అయి ఓడిపోయింది.

'రేపే కాదూ! రోగిని తీసుకువెడతారు....ఈరాత్రే తాను ఏ 'Connine' వో ఇంజెక్టుచేస్తే. రెండు మూడు రోజుల్లో ...అప్పుడు రామారావు పేరు—అతనిఖ్యాతి, మోజు,....వెంకటచలం గర్వం—

ఇస్తే తన్నేం జెయ్యగలరు? శ్రీపాదవారి కోడలు అల్లాగే చచ్చింది కాదూ?అ...ల్లాచంపేసనివీళ్ళు నామీదsecond degree murderకు సాక్షం ఏమి తీసుకురాగలరు? తన్ను ఏవరూ, ఆఖరికి ఈ ప్రసిడెంటు, ఈడి. యమ్ వో కూడా ఏంచెయ్యలేరూ?....తనల్లాచేస్తేనో...'

దూరంగా కేతువు అరుస్తు పారిపోయింది...తాలూకా ఆఫీసులో పది ఘంటలూ వాచ్మేన్ కొట్టేసేడు....

తన పగ తీరుతుంది...తన్నుచేసిన అవమానానికి కసితీర్చుకొంటుంది. ...తను డబ్బు తృష్ణ రామారావు పేరుపోతే....తాను అతని మల్లే పెద్దమేడ కట్టించేస్తాడు ...అందులో కూర్చుని..."

డాక్టరు మోహన్ చేతిలో సిగరెట్టు తీవిగా ash box లోపడి పోయింది...

'ఇంకేముంది తన పేరు వాడవాడల్లోను మ్రోగిపోతుంది?' తను ఓ పెద్ద పేరుగల డాక్టరు అయిపోతాడు...అప్పుడు తను వూహించుకొన్న వూహలన్నీ నిజమైపోతాయి... "అప్పుడు వెంకటచలం...రామారావు...."
**Ash tray** లో సిగరెట్టు ఒక్కసారిగా వెలుగువెలిగి ఆరిపోయి బూడిదై పోయింది...ప్రక్కగానున్న బూడిదలోకలసి తాను కాలగర్భంలో అంతే అప్పట్లు కౌగలించుకుంది.

దూరంగావున్న కుక్క కాంపౌండు గేటు దగ్గరగా కుయ్యోమని ఆలా పించింది.

